446) సామంతం/మాయామాళవగౌళ

ప॥ నిక్కమైననాలోనినెలవు గాన లేను। దిక్కు నీవే హరి నా తెలివేటి తెలివి॥

చ॥ నీటిలో మునిగి వచ్చి నిర్మలుడ ననుకొందు। గాటమై యావేగి లేచి కా నందును।
తేటలఆదేహమే దిష్టము అనేనే। పాటిలేనిభావపునాబదు కేటిబదుకు॥

చ॥ యెన్న నొక బంటు నేలి యేలికె నే ననుకొందు। పన్ని నే నొకరి గొల్చి బంట నందును।
మున్నిటినామనసె మొదలినాపుట్టుగే। యిన్నివికారాలనాయెరు కేటియెరుక॥

చ॥ కాంచనము చేతనుంటే కలవాడ ననుకొందు।పెంచి యొకవేళ నే బేద నందును।
కంచుమాయ బొరలగా గాచితి శ్రీవేంకటేశ। కొంచినయిన్నాళ్ళు నాగుణ మేటిగుణము॥